



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 2 మే 2025 పేజీలు 11


## చేవెళ్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో

# మేడే వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 1) ః చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి సీఐటీయూ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ..... ప్రపంచ వ్యాప్తంగా మేడేను కార్మికులు జరుపుకుంటున్నారన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్సుగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తున్నారని మండిపడ్డారు. మేడే పోరాటం 8గంటల పని విధానం కోసం జరిగిన పోరాటమని కానీ నేటి పాలకులు 8గంటల పనివిధానాన్ని తీసి 12గంటలకు పొడిగించాలని చూస్తున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక చట్టాలపై అనేక పోరాటాలు సమరశీల ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు స్వప్న, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు యాలాల ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి, ఎల్లయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు, మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తదితరులు ఉన్నారు.

## చెక్కులు తీసుకున్న కుటుంబాలు

# తులం బంగారం ఎక్కడ అని ప్రశ్న...?

- ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 83 చెక్కుల పంపిణీ.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీలో చెక్కులు తీసుకున్న కుటుంబాలు తులం బంగారు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారని మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 83 చెక్కులను బాలాపూర్ మండల తాసిల్దార్ ఇంద్రాదేవి కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్లతో కలిసి మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... చెక్కులు తీసుకున్న కుటుంబాలు తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ప్రజల హక్కుల కోసం, హామీల నెరవేర్పు కోసం నిరంతరం పోరాడతామని బి ఆర్ ఎస్ పార్టీ తెలియజేశారు. ప్రజల కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని సబితా రెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో

## కార్యకర్తల బలమే తెలంగాణలో

# కాంగ్రెస్ పార్టీ బలం




శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 01) : శంషాబాద్ మున్సిపల్ కేఎల్ సీసీ కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

# త్వరలో రైతులకు ఇండ్ల స్థలాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 01) ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించడం జరుగుతుందని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమీషనర్ కె.శశాంక తెలిపారు. గురువారం కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతుల ఇండ్ల స్థలాల కొరకై లేఅౌట్ అభివృద్ధి పనులను టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్, అధికారులతో కలిసి పరిశీలించారు.

# సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న అబ్దుల్ రౌఫ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01): మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి శ్రమశక్తి అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ కి చెందిన ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ గిగ్ అండ్ ప్లాట్ ఫార్మ్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రౌఫ్ శ్రమశక్తి అవార్డును గురువారం రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం అబ్దుల్ రౌఫ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికి తమ శ్రమకు తగిన ఫలితం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అందుకు నిదర్శనమే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న ఈ అవార్డు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల బలమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలం



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో ఈ విస్తృతస్థాయి సమావేశానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా పరిశీలకులు శివసేన రెడ్డి, ధారాసింగ్, సంతోష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, భీమ్ భరత్ పారిజాతం నరసింహారెడ్డి, కేఎల్ఆర్ లక్ష్మారెడ్డి మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల ఇన్చార్జిలు , ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. దీనిలో భాగంగానే గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలన ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అలుపెరుగని పోరాటంతోనే నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నదని అన్నారు. పని చేసే ప్రతీ కార్యకర్తకి పార్టీ సముచిత న్యాయం చేస్తుందని అన్నారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వుంది ఎవరికి ఎలాంటి ఇబ్బందులు వున్న పై అధికారులకు ఫిర్యాదు చేసి పార్టీని బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యకర్తల బలమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలం అని కార్యకర్తలకు ఉత్తేజానిచ్చారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోవడం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ కృషికి తార్కాణం అన్నారు. రాబోయే రెండు దఫాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అందు ప్రతీ కార్యకర్తకు పార్టీలో గౌరవం ఉంటుందని అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# చెక్కులు తీసుకున్న కుటుంబాలు తులం బంగారం ఎక్కడ అని ప్రశ్న...?




**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, ఎ. భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, శీను నాయక్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పంతంగి మాధవి, విజయలక్ష్మి, బాలాపూర్ ఆర్ఐ ప్రశాంతి, సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 01): పదవతరగతి 2025 వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభచూపి పాఠశాలకు గుర్తింపు తెచ్చిన మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌నారాయణ, ఉపాధ్యాయ బృందం సత్కరించి అభినందించింది. ఈసందర్భంగా పాఠశాల స్థాయిలో 517 మార్కులు సాధించిన సూర్యప్రకాష్, 497 మార్కులు సాధించిన దీక్షిత, 487 మార్కులు సాధించిన లక్ష్మిప్రసన్నలను వారు శాలువాలతో సత్కరించి అభినందించారు. అదే విధంగా పదవతరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో ప్రతిభచూపిన కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్కులపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిది



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:2): మండల పరిధిలోని రావిరాల గ్రామానికి చెందిన గందేటి పవన్ కుమార్ కు సి ఎం రిలీఫ్ ఫండ్ మంజూరీ అయింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రము పల్లి రాజు మాట్లాడుతూ మన షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధిక సంఖ్యలో సి ఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరీ చేసిన ఘనత మన ఎమ్మెల్యే శంకరన్న దక్కుతుందని ఆయన అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు ఏ అపదా వచ్చిన వెంటనే పేదలకు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఈ రోజు ఉదయం రావిరల గ్రామానికి చెందిన గందేటీ పవన్ కుమార్ కు మండల అధ్యక్షుడు రాజు చేతుల మీదుగా 60.000. వేల రూపాయల చెక్కును అందజేశారు. బాధితుడు పవన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడు రాజు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివకుమార్. నిలయ్య. ధీమా రాజేష్. వీరసముద్రం గోపాల్. మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. రామకృష్ణ. చిన్నయ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. సభ్యులందరూ రామాలయం దేవాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్లు మీర్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ హాజరై, నూతన అధ్యక్షులైన బిక్షపతి చారి మాట్లాడుతూ... నూతన కమిటీ ఎన్నికైన సభ్యులందరూ ప్రమాణం చేసిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో పనిచేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ కాలనీ అభివృద్ధి విషయంలో మా వంతు సహకారం ఎప్పుడు మీకు ఉంటుందని కాలనీలో అందరినీ కలుపుకుంటూ అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి ముందుండాలని తెలియజేశారు. తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పాలెం నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ కవచం రఘు, కోశాధికారిగా గజవాడ కృష్ణ, ఉపాధ్యక్షులు, సత్యనారాయణ ముదిరాజ్, కుమారస్వామి, శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, నరసింహ, జాయింట్ సెక్రెటరీగా జనార్ధనా చారి, నీలకంఠం, హరీష్, బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానుచందర్, విజయ్, యశ్వంత్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సురేష్ బాబు, ధనరాజ్, కార్తీక్, కపిల్,వెంకటేష్,రమేష్, సాగర్, రఘునాథ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థుల విజయఢంకా



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 01): తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పది పలితాలలో మండలంలోని నేదునూరు సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. 554 మార్కులతో మండల ద్వీతీయ స్థానంలో నిలిచిన మలిహా బేగం, కీర్తి 526 మార్కులు, మణిచరణ్‌లను గురువారం పాఠశాల యాజమాన్యం శాలువాతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మేరిస్ ప్రావిన్స్, ప్రోవిన్షియల్ సుపిరియర్ ఫాదర్ బిబిన్ జార్జ్, కరస్పాండెంట్ పాదర్ నబి అడ్మినిస్ట్రేషన్ ఫాదర్ ఆరిక జోసేష్, ప్రిన్సిపల్ సిస్టర్ శాంతిని ప్రియ, ఉపాధ్యాయులు అరుణ్, ప్రసాద్, చందన,దీపిక, శిరీష తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో భృంగీ స్కూల్

# విద్యార్థుల ప్రభంజనం......

◆ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన బృంగి విద్యాసంస్థల కార్యదర్శి ప్రమీల




**వికారాబాద్, మేజర్ న్యూస్ (మే01):**
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో భృంగి ఇంటర్నేషనల్ స్కూల్విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఏడాది 2025 ఎస్సెస్సీ ఫలితాల్లో అద్భుతమైన విజయాన్ని సాధించారు. అత్యధికంగా 578 మార్కులతో టి. శ్రీ హర్షితా రెడ్డి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 57 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం జరిగింది. ఈ ఏడాది భృంగీ స్కూల్ నుండి 7 మంది విద్యార్థులు పూర్తి 10/10 గ్రేడ్ పాయింట్ సాధించగా, 570కి పైగా 5 మంది, 560కి పైగా 11 మంది, 550కి పైగా 22 మంది విద్యార్థులు మెరిశారు.మొత్తం 60 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. ప్రతిభావంతుల జాబితా : టి. హర్షితా రెడ్డి- 578, ఎ. హర్ష ప్రియా 576, జి. మణిదీప్ 575,ఎన్. సమీక్షా రెడ్డి 573, పి. మిత్ర - 572, ఎస్. అశ్విన్ ,కార్తీక్ - 568, ఎ. శృతి లయ - 567, షిరీన్ - 565, డి. రితికా రెడ్డి 563, అంషారా - 560, బి. లస్య - 559, 10/10 గ్రేడ్ పాయింట్: 7 మంది, 500కి పైగా మార్కులు సాధించినవారు: 60 మంది, 400కి పైగా: 133 మంది, 360కి పైగా: 151 మంది, పాస్ శాతం: 95% A గ్రేడ్ సాధించినవారు: 92 మంది ఉన్నారని పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి పేర్కొన్నారు. ఈ విజయానికి మూలస్తంభంగా నిలిచిన విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం అద్భుతంగా సమన్వయమై ఈ ఫలితాలను తీసుకొచ్చాయని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

**ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను సన్మానించిన బృంగి విద్యాసంస్థల కార్యదర్శి ప్రమీల....**

.23 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలోణ్యమైన విద్యను అందించాలని చైర్మన్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ భృంగీ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని భృంగీ విద్యాసంస్థల కార్యదర్శి ప్రమీల పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధన ఈ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్నామని, సీబీఎస్ఈ తో పాటు ఇంటర్ విద్యార్థులకు శ్రీ చైతన్య కళాశాలలో ఏ విధంగా బోధన ఉంటుందో అదే విధంగా ఇక్కడ బోధన అందిస్తున్నామన్నారు. ముమ్ముందు కూడా విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందిస్తామని జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని, ఇందుకు సహకరించిన డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కుమారస్వామి, శివ ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి,అద్యాపకులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరిట్ హై స్కూల్ విద్యార్థుల మెరుపు

◆ అవుషాపూర్ విద్యార్థులకు ఘనసత్కారం
బాలచారి కుటుంబానికి వైఎస్ఆర్ ట్రస్టు ఆదరణ



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 01):**
ఔషాపూర్ గ్రామంలో గల మెరిట్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో తమ సత్తా చాటారు. ఈ స్కూల్‌లో చదువుతున్న బాలా చారి (585), డి.దీక్షిత (577), సిహెచ్. సాత్విక (541) ఉత్తీర్ణతతో పాటు మెరిట్ సాధించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అభూతపూర్వమైన విజయాన్ని సాధించిన ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. మండలంలో టాప్ ర్యాంక్ సాధించిన బాలచారి తండ్రి ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. పేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి పై చదువుల కోసం వైఎస్ఆర్ రెడ్డి ట్రస్టు నుంచి పూర్తిస్థాయి సహాయం అందిస్తాం అని తెలిపారు.నేటి యువత చదువుతో జీవితాన్ని వెలుగుపరచుకోవాలి. ముఖ్యంగా బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నారు. వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచెందర్ రెడ్డి, స్థానిక నాయకులు సాయిలు, వెంకటేష్, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం....

**మోమిన్ పెట్ , మేజర్ న్యూస్ (మే 01):ం**
మేడే కార్మికుల ఐక్యత పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని కార్తికేయ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే. రాములు అన్నారు.గురువారం మండల పరిధిలోని కార్తికేయ ఇండస్ట్రీ ఆవరణలో మేడే కార్మికుల జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్మిక శ్రమకు తగిన గుర్తింపుతో మేడే జరుపుకున్నట్లు తెలిపారు.మేడే కార్మికుల ఐక్యత పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రవి ,అసిస్టెంట్ సెక్రటరీ ఆవుసలి రాములు, ట్రెజరీ బి.నర్సింలు ,వర్కింగ్ యూనియన్ కార్మికులు శ్రీనివాస్, ఈజీ నగేష్, జి. దేవరాజ్, ఎన్ .శ్రీనివాస్ ,ఏ.లక్ష్మణ్ , ఎన్.ప్రవీణ్ ,కే.మాణిక్యం,వి.రామాచారి ,తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల ఐక్యతే అభివృద్ధికి మౌలికం : సీఐ శ్రీనాథ్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే, 1):**

◆ఘనంగా శామీర్‌పేట అలియాబాద్‌లో మేడే వేడుకలు



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, కార్మికుల సమగ్ర అభివృద్ధి కోసం ఐక్యత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "కార్మికుల ఐక్యత వల్లే వారు పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి తమ హక్కులను సాధించగలిగారు. మేడే రోజును ఆ పోరాట సంకేతంగా జరుపుకుంటూ కార్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి" అని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంతం కృష్ణారెడ్డి, గాదే వెంకటేష్, ఎం.కిష్టప్ప, ఎల్లయ్య, వెంకటేష్ చారి, గోపాల్ గౌడ్, డి. గణేష్, కే. గణేష్, సిహెచ్. ఆంజనేయులు, రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై మేడే సందేశాన్ని గౌరవించారు.

## డిటిసి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రీనివాసులు....

**వికారాబాద్,మేజర్ న్యూస్ (మే01):**




వికారాబాద్ డిటిసి డిఎస్పీగా ఎస్. శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన డిటిసి ప్రిన్సిపాల్ (ఏఎస్పి) పీవీ. మురళీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.ఇదివరకు ఆయన బాలానగర్ ట్రాఫిక్ ఏసిపిగా పని చేశారు. బదిలీపై ఆయనను వికారాబాద్ డిటిసి డిఎస్పీగా నియమితులయ్యారు.

## పది పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ




**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 2):**
పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో కొడంగల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు అబ్దుల్ బాసిత్ 578, అయేషా జాబిన్ 568, కే.చరణ్ 552 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఎండీ.మక్సూద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## బాదిగోనీబాయికి రోడ్డు సౌకర్యం కల్పించండి.....

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(మే 01):**



మండలం లోని దేశాయిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో లో ఉన్న బాదిగోనిబాయి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడం తో తరతరాలుగా విద్యకు, ఉపాదికి, అత్యవసర వైద్యం వంటి కనీస వసతులు నోచుకోలేక అనాగరికంగా జీవనం సాగిస్తున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుంటున్నారని, విద్యా వైద్యం కోసం వెళ్లాలంటే పది కిలోమీటర్లు నడవల్సి వస్తుందని తెలిపారు. మా ఊరిలోకి అంబులెన్సు రావాలంటే కిలో మీటరు దూరంలో ఉన్న గేట్ దగ్గర నిలపెట్టి అక్కడివరకు మోసుకెళ్లే దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. మా బాధలు కళ్లారా చూస్తున నాయకులకు చలనం లేకపోవడం బాధాకరమని మా సగం జీవితాలు ఆగమ్యాగొచరంగ అయిందని ఎంతో భవిష్యత్తు ఉన్న మా పిల్లల చదువులను దృష్టిలో ఉంచోకోనైనా మా గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ యువకులు కోరారు. ఈ కార్యక్రమం లో బదిగే

# పది ఫలితాలలలో హోలీ స్పిరిట్ పాఠశాల హవా








షాబాద్ మేజర్ న్యూస్ ( మే 01 ) :షాబాద్ మండలం లోని హోలీ స్పిరిట్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సంగీత తెలిపారు. పాఠశాలలో -మొత్తం 28. విద్యార్థులుండగా అందరూ అద్భుతమైన ఫలితాలు సాధించారు. షాబాద్ మండలంలో లక్ష్మీప్రియ (569) మార్కులతో రెండవ టాపర్ గా నిలిచారు. , సిద్ధి భూమిక (565)మండల్ టాపర్ మూడు (547), పోనీ అపూర్వ (543) ఎడ్ల కీర్తన (535), కోడి గంటి నందీశ్వర్ రెడ్డి (516), ఉస్మా పాతిమా (538) బుర్ర శ్రీజ (520). అత్యుత్తమ సాధించారు ఫలితాలు సాధించిన విద్యార్థిలను సన్మానించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# కందుకూరులో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 01): ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని నేదునూరులో గురువారం మేడే ఉత్సవాలను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వీరమల్ల శ్రీరాములు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల నాయకులు బుడ్డీరపు శ్రీనివాస్, అంకళ్ల కుమార్‌లు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ మేడే అని అనారు. అనేక మంది కార్మికుల రక్తార్పణతో 18 గ ంటల నుండి 8 గంటల పని దినాలు కల్పించారని అన్నారు.ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలు, హక్కులను కాలరాస్తు 12 గంటలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో 56 రకాల చట్టాలు ఉండగా వాటిని రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కనీసం కార్మికులు పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా మోడి ప్రభుత్వం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని,ఉపాధి పథకం లేకుండా చేయాలనే ప్రయత్నాలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఖాళీ స్థలం ఉంటే ఇల్లు కేటాయిస్తామని చెపుతున్నారని, ఇల్లు జాగ లేనోడికి ఏ విధంగా ఇళ్లు కట్టిస్తారని అడిగారు.ఇళ్ల స్థలాలు చూపించి ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎం.యాదయ్య, సీపీఎం నాయకులు వంగూరి యాదయ్య, ఎస్.రాములు, పి.శ్రీరాములు, ఎండి జాఫర్ బేగ్,పాషా,బిక్షపతి, ఎ.కృష్ణ, నర్సింహ్మా, వెంకటేష్, ఉపాధి కూలీలు, గ్రామపంచాతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.★సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్మిక దినోత్సవం పురస్కరించుకుని పాషా నరహరి భవనం, ఆటో కార్మికులు, ఆకులమైలారం,ముచ్చర్ల, విద్యుత్ కార్యాలయాలలో జండా ఎగురువేశారు. నాయకులు పొల్కం శ్రీరాములు,చందు, శారద,గణేష్, జంగమ్మ, అలివేలు, సరస్వతి, వెంకటమ్మ, మాధవి, శ్రీలత,రేణుక, షాజహాన్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. మహేందర్, భరత్, చంటి, జంగయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

▶▶ జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు

▶▶ బాలాపూర్లో ఇంటింటి ప్రచారం మాజీ మేయర్ పారిజాత రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): దేశంలో దళితులు, ఆదివాసిలకు సంబంధించిన చట్టాలను భారతీయ జనతా పార్టీ పూర్తిగా బలహీనపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. రాజ్యాంగ ప్రజాస్వామ్య సంస్థలకు వ్యతిరేకం చేయడం వల్ల రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల్లో ప్రజలకు తెలియజేస్తున్నామని మాజీ మేయర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి తోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను రాజ్యాంగం పట్ల బీజేపీ పార్టీ చేస్తున్న వివక్షతను వివరించి జైబాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. వ్యతిరేకంగా కుట్ర చేయడం అంటే ఈ దేశంలోని 90 శాతం ప్రజల హక్కులను ఉల్లంఘించడంగానే భావించాలి అన్నారు. ఒకప్పుడు భారతదేశ స్వతంత్రం ప్రజాస్వామ్యానికి నిర్మతగా నిలిచిన



కాంగ్రెస్ ఇప్పుడు ఈ దేశ రాజ్యంగాన్నీ పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ, ఖర్గే నేతృత్వంలో ఈ నినాదం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ జాతికి తెలిపే విధంగా కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, టి పిసిసి మెంబర్ అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనవత్ బాలు నాయక్, ఎర్ర జైహింద్, నాయకులు మర్రి హన్మంత్ రెడ్డి, బల్ లింగని జంగయ్య, క్యారగార శ్రీధర్, సూర్ణగంటి విజయ్, బంగారి అశోక్, బొల్లాపల్లి కుమార్, నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, గొరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, మనోహర్, భాను, సుధాకర్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా సేవలను సద్వినియోగించుకోవాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): తపాలా సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో ఓల్డ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన పోస్టాఫీసును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పోస్టాఫీసుల ద్వారా అనేక సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ తపాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఘనంగా మేడే ఉత్సవాలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే01): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో, తుక్కు మున్సిపాలిటీ పారిశ్రామిక వాడల్లో సిఐటియు జెండా ఆవిష్కరించి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులు హక్కులు సాధించిన రోజు అనేక త్యాగాలు చేసి ఎనిమిది గంటల పనితో పాటు అనేక హక్కులు సాధించి నాటి పాలకులకు సవాల్ విసిరిన రోజు ప్రపంచవ్యాప్తంగా కులం మతం ప్రాంతం లింగ వివక్ష అనేక సమస్యలు ఉన్న దేశాలలో కూడా మేడే రోజున అంగరంగ వైభవంగా ఉత్సావాలు జరుపుతారు అన్నారు. నేటి పాలకులు కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న అనేక హక్కులు కాళ్ల రాయడానికి వ్యూహం రచిస్తున్నారు ప్రజలను ఎల్లకాలం మోసం చేయడం ఎవరి తరం కాదు కార్మికులు ప్రజలు రైతులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జోరల శ్రీశైలం, గ్రామ అధ్యక్షుడు స్వర్ణగంటి చంద్రయ్య, కటికల శంకర్, డప్పు పరమేష్ ,కొమ్మగళ్ళ కృష్ణ, నల్ల శేఖర్, పురుషోత్తం, మహేందర్, పేలే రవి గద్దగుటి రాములు, సలేకుల పర్వతాలు గ్రామ పెద్దలు కర్రోళ్ల చంద్రయ్య మునగపాటి నవీన్ అల్లే కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి పాలాభిషేకం..



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 01)ః భారతదేశంలో కుల జనగణన లెక్కలను పారదర్శకంగా చేస్తామని చెప్పడంతో వారి నిర్ణయానికి మద్దతునిస్తూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సర్కిల్‌లో భారత ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ చిలుకూరి బీరప్ప, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు జె.సిద్ధప్ప, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, మాజీ కో అప్షన్ మెంబర్ జె.లక్ష్మీపద్మాజా, రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బి. శివకుమార్, మున్సిపల్ ఓబిసి మోర్చా అధ్యక్షులు బి. శంకర్, ఓబిసి మోర్చా కార్యదర్శి రేఖ, ఆనంద్‌రావు, మాజీ వార్డు మెంబర్ డి. రాజేశ్, మధు ఓర్స్ ఎస్. వెంకటేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు , కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి....

◆చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

◆కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

◆ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**మేడిపల్లి,మేజర్ న్యూస్ (మే 01):** ప్రభుత్వాలు, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ డిపో వద్ద ఏఐటీయూసి అనుబంధ రంగం ఆర్టీసీ ( ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ అరుణపతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.... 1886 లో అమెరికా, చికాగో లోని "హే" మార్కెట్ లో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేసి మరణించిన వారికి గుర్తుగా మే1 న ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు విశ్వమంతా ముందుకు నడిపించేవాడు కార్మికుడు. తన చెమట చుక్కలను, రక్త మాంసాలను, కరిగించి పనిచేస్తేనే ప్రపంచం ముందుకు కదులుతుంది.వారికి శ్రమకు తగ్గ గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు, పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని పెంచే కుట్ర చేస్తు కార్పొరేట్,పెట్టుబడిదారుల ధనార్జనే ధ్యేయంగా అధిక గంటల పని భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి, ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పే స్కేల్ ఇస్తామని, అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె. లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ బి. ధనుంజయ్,ఉప్పల్ డిపో కార్యదర్శి సిహెచ్ కృష్ణ, సహాయ కార్యదర్శి బాలకృష్ణ,సంయుక్త కార్యదర్శులు గోవర్ధన్ , వీజె రెడ్డి,ప్రచార కార్యదర్శులు, నరసింహ,పిఎస్ రెడ్డి, బాలయ్య, కోశాధికారి శ్రీనివాస్ ఏఐటీయూసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ రమేష్ ,మండల కార్యదర్శి మహేశ్వరీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాత రాజు, సిపిఐ నాయకులు బొందయ్య, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన కసరత్తు హర్షణీయం : పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మే 01) :** దేశంలో కులగణన చేపట్టాలని కేంద్ర రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకోవడం పట్ల పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో గురువారం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, నరేంద్ర మోదీ చిత్రపటాలకు ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేయించిన కులగణనతో మేలు జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం భావించడం అభినందనీయమన్నారు. రాజ్యాధికారంలో అన్ని వర్గాల ప్రజలకు చోటు దక్కాలంటే జనగణనతో పాటు కులగణన జరగాలన్నారు. మేమెంతో.. మాకంత.. అంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు యు.వెంకటేశ్, బి.రాజేందర్, ఎం.అర్జున్, జి.రమేష్, జాఫర్ హుస్సేన్, లక్ష్మి, వనజ, స్వాతి, కవిత, స్వప్న, శ్రీధర్, ఆలీ, యోగేష్, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

## పలు శుభకార్యల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డి

◆పలువురితో కలిసి పాల్గొన్న బుయ్యని

◆ఎక్కడ చూసిన సందడే సందడి...



**తాండూరు, మేజర్ న్యూస్(మే 01) :** తాండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మరియు ఆర్బిఓఎల్ ప్యాక్టరీ యజమాని ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు వివిధ శుభకార్యక్రమాలల్లో పాల్గొన్నారు.తాండూరు టౌన్ తో పాటు నియోజకవర్గంలోని పలు చోట్ల జరిగిన ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొన్నారు.పార్టీ నేతలు పలువురితో కలిసి బుయ్యని పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి వెంట పెద్ద సంఖ్యలో అనుచరగణం రావడంతో ఎక్కడ చూసిన కార్యక్రమాలల్లో సందడే సందడే కనిపించింది. కాంగ్రెస్ పార్టీ యూత్ నేత సంతోష్ కుమార్ కు చెందిన నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్నారు.తాండూరు పట్టణ సమీపంలోని జీపీఆర్ గార్డెన్ లో జరిగిన పెండ్లి వేడుకలతో పాటు మరికొన్ని చోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నూతన వదువరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రుద్రారం మైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్,

## కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా ఎర్ర సాయిలు

**కీసర, మేజర్ న్యూస్,(మే 01):**



కీసర గ్రామ అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల సాయిలును మండల కమిటీ ఏకగ్రీవంగా నియమించింది. గురువారం కీసర గ్రామంలోని మల్లన్న ఆలయం వద్ద మండల అంబేద్కర్ సంఘం సమావేశం జరిగింది. ఇందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ సంఘంను మరింత బలోపేతం చేసే దిశగా మండల కమిటీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్ గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో కీసర గ్రామానికి బలమైన నాయకత్వం అవసరం ఉన్న నేపథ్యంలో ఎర్రోళ్ల సాయిలు అధ్యక్షునిగా నియమిస్తూ పూర్తి కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం ప్రదాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, కోశాధికారి కానుకుంట శ్యాం కుమార్, సంయుక్త కార్యదర్శి కట్ట శంకరయ్య, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, పందుగ రాజలింగం ముదిరాజ్ లు పాల్గొన్నారు. కీసర గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తుడుం బాల్ రాజ్, ఉపాధ్యక్షులుగా ఎంకిరాల నర్సింగ్ రావు, పుంద్రు మల్లేష్, కోశాధికారి : నర్సింగ్ (టోని), సంయుక్త కార్యదర్శులు శీలం ఉపేందర్, తుడుం భరత్ కుమార్, జాలిగం ప్రతాప్, చినింగని కిరణ్, మొరుగు వెంకటేష్,మర్యాల నర్సింగ్,కుంటోళ్ల సదా శివలను ఎన్నుకున్నారు.

## కార్మిక శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం.....

రాష్ట్ర సర్పంచుల ఐక్యవేదిక మాజీ అధ్యక్షులు కొనింటి సురేష్

**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (మే01):**



కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం అని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొనింటి సురేశ్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపు కునేందుకు సంఘటిత, అసంఘటిత కార్మికులు సన్నద్ధం అవుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదని వాపోయారు. ప్రైవేటీకరణ పెరిగి న కొద్దీ సర్వీసు భద్రత తగ్గుముఖం పడుతోందని, ఫలి తంగా శ్రమదోపిడీ పెరుగుతోందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల దృష్ట్యా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న వారికి కనీస వేతనం 30 వేలు చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు.

## ఘనంగా మే డే వేడుకలు

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 1):** కొడంగల్ పట్టణంలో స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు నారాయణ నాయక్, అధ్యక్షుడు పరిగి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తూము రాములు, ప్రధాన కార్యదర్శి చింతకాయల అంజి, బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు రవి గౌడ్ తదితరులు మాట్లాడుతూ కార్మికులను కేవలం శక్తిగా కాకుండా ఒక మేధా స్వరూపంగా గుర్తించాలనే భావనతో మన హక్కుల కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటయ్య, పకీరప్ప, మొగులప్ప, ఆనంద్, శ్రీనివాస్, అంజి, రాజు నాయక్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో..కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

▶▶ సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య

▶▶ ఘనంగా మేడే వేడుకలు ▶▶ మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాలో ఎర్ర జెండా రెపరెపలు





మంచాల, మేజర్ న్యూస్ (మే 01) : మేడే ఇచ్చిన స్ఫూర్తితో రాబోయే రోజులలోకార్మికులు సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడాలని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాలలో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. నోముల గ్రామంలో నిర్వహించిన మేడే వేడుకలలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు చికాగో నగరంలో కార్మికులు అలు పెరగని పోరాటం చేసి పాధించుకున్న హక్కులను నేటి బీజేపీ ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. లేబర్ కోడ్‌ల పేరుతో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పల్లాటి జగన్, నాయకులు ఈరమళ్ల శివకుమార్, చిత్రం నాగరాజు, ఎర్ర ఆంజనేయులు, మహిళా నాయకురాలు ఈరమళ్ల లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## కులగణన నిర్ణయం హర్షణీయం – బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాల్సిన తీసుకున్న నిర్ణయం అభినందించదగ్గ విషయమని బీజేపీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు సొంటి శేఖరప్ప ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ నిర్ణయం మేరకు కులగణన పూర్తి చేసి ప్రజలకు వాటి ఫలాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రధాని మోడీ సారధ్యంలో దేశ ప్రజలకు న్యాయం జరగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందిగారి శివరాజ్, ఆదిత్యారెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణ, నడిమింటి రాజేందర్, మస్కురి వెంకటేష్, తలారి నరేష్, గోదా రవి యాదవ్, బ్రహ్మచారి, కుమార్, బలవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

▶▶ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు రూ.21వేల నగదు, పట్టుచీరను బహుమతిగా అందిస్తున్న ట్రస్ట్ చైర్మన్

▶▶ అనుకోనివిధంగా ఆపదలకు గురై గాయపడ్డ, మృతిచెందినవారి కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటుతో ఆదుకుంటున్న ట్రస్ట్ చైర్మన్‌కు కడ్తాల్ మండల ప్రజల నీరాజనాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 01): పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు 21వేల రూపాయల నగదుతో పాటు మేనమామ కానుకగా పట్టుచీరను బహుకరించి ఆపదలో ఉన్న పేదలకు అండగా తానున్నానని భరోసానిస్తున్నారు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్. కడ్తాల్ మాజీ జడ్‌పిటిసిగా, బిఆర్‌ఎస్ సీనియర్ నేతగా, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అనునిత్యం వివిధ కార్యక్రమాలతో బిజీ బిజీగా వుండే ఈయన మండలంలోని ఏ గ్రామం, తాండాలో పేదలకు ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటున్నారు. ఇప్పటికే మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల్లో ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం, అనుకోని విధంగా ఆపదలకు గురై గాయపడ్డ, మృతిచెందిన వారి కుటుంబాలకు లక్షల రూపాయలు తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక తోడ్పాటునిస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు దశరథ్‌నాయక్. ఈ క్రమంలో కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామానికి చెందిన నేనావత్ అనిత, చందర్‌నాయక్ దంపతుల కుమార్తె స్వాతి వివాహం గురువారం నిర్వహించగా ఈ వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ తదితరులతో కలిసి దశరథ్‌నాయక్ హాజరై పెళ్ళికూతురు స్వాతి దంపతులను ఆశీర్వదించి 21వేల రూపాయల నగదు, మేనమామ కానుకగా పట్టుచీరను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, కడ్తాల్ బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ , ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు జైపాల్, గోపాల్, అంజి, శ్రీకాంత్, బస్సీ, దాస్య, మల్లేష్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): కార్మికుల కోసం మేడే వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని సీపీఐ కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు అన్నారు. 139 వ మేడేను పురస్కరించుకొని గండిపేట్ మండలంలోని నార్సింగి మున్సిపాలిటీలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ మేరకు కార్మికులందరూ ముక్తకంఠంతో ఏకమై పోరాడాలన్నారు. అనంతరం గండిపేట్ మండలంలోని మణికొండ మున్సిపాలిటీలో మేడే సందర్భంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శంకరయ్య, సత్యం, మండల కార్యదర్శి స్వామి, బీఓసీ కార్యదర్శి బాబురావు, సహదేవ్, శ్రీను, మహ్మద్, గుర్నాథ్, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన నిర్ణయం హర్షణీయం



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 01): ప్రధానమంత్రి నరేంద్ర మోది నేతృ త్వంలోని కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హర్షనీయం అని ఓబిసి మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులాల లెక్కలు తీయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయం వల్ల అసలు వాస్తవాలు వెలుగు చూస్తాయని అన్నారు. ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న కుల గణనలు, సర్వేలు గందరగోళంగా ఉండడంతో కొన్ని కులాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఖచ్చితమైన లెక్కలు వస్తాయని మోది ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

– రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి దూసుకెళ్తుందని అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, తెలంగాణ ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రచార కమిటీ అధ్యక్షులు మధుయాష్కీగౌడ్, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి వరకు కమిటీలు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల్లోనే ఉంటూ పని చేయాలని వివరించారు. ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. ప్రస్తుత పాలన, గత పాలనను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన, జనాబా లెక్కలపై కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదం పొందడం

▶▶ దేశ ప్రధాన మంత్రి నరేంద్రకి ప్రత్యేక ధన్యవాదాలు

▶▶ ఈ కులగణన, జనాబా లెక్కల తో బి సి లకు ఎంతో ప్రాధాన్యత

▶▶ బిజెపి రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:2): ఈ రోజు కేంద్రములో ప్రధాన మంత్రి మోడీ అద్యక్షణలో క్యాబినెట్ ఆమోదం పొందడం బడుగు వర్గాల వారికి ఎంతో మేలు చేస్తాయని మచ్చ సుధాకర్ రావు తెలిపారు. మన జిల్లా ప్రజలు ఎన్నో కష్టాల నుంచి గట్టెక్కించే నదుకు మోడీ సహకరించి నందుకు ప్రధాన మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు.



# గ్రామాల్లో నేటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి....

## ◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 01):**
గ్రామాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం త్రాగు నీరు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, రాజీవ్ యువ వికాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పింఛన్లు తదితర సమస్యలపై ఎంపీడీఓ, ఎంపీఓ, ఎపిఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నీటి సరఫరాకు సంబంధించి బోర్లు, పైపు లైన్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుంటుబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో నీటి సరఫరా, విద్యుత్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపొందించేందుకు ఉపాధి హామీ పథకం కింద చెక్ డ్యాములు, ఫామ్ పాండ్స్ , ఇంకుడు గుంతల నిర్మాణాలకు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టాలని అదేవిధంగా త్రాగునీరు, టాయిలెట్ల సదుపాయానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, ఇంచార్జ్ డిఎస్సీడీఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, పంచాయతీ రాజ్ ఇఇలు ఉమేష్ , సత్యనారాయణ రెడ్డిపాల్గొన్నారు.




# దేవుని భూమి కబ్జాకు యత్నం....

◆దేవుని భూమిని కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
◆నాయకులు- గ్రామ ప్రజలు



**పూడుర్, మేజర్ న్యూస్ (మే 01):**
దేవుని భూమి కబ్జా చేస్తే ఊరుకునేది లేదని మాజీ ఎంపిటిసి సురేందర్,మాజీ సర్పంచులు దయాకర్, రాములు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామ శివారు విష్ణు గూడెంలో హనుమాన్ ఆలయ భూమిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం చుట్టూ ముగ్గు వేసినట్లు గుర్తించారు. గ్రామస్తులు అక్కడికి చేరుకొని కబ్జా కోరల నుండి భూమిని కాపాడడానికి ప్రజలంతా కలిసి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూముల రేట్లు పెరగడంతో తప్పుడు దృవపత్రాలు సృష్టించి భూ దందాలు చేసే వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవుని పేరును ఉన్న భూమి అమ్మి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అతి పురాతన ప్రసిద్ధి చెందిన హనుమాన్ ఆలయం,ఈ ప్రాంతంలో జాతర ఉత్సవాలు జరిపే వారని అన్నారు. అయ్యప్ప స్వామిలు, శివ స్వాములు ఈ ప్రాంతంలోనే దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు పురాతన గుండాన్ని పూడిక తీసి నూతనంగా ఏర్పాటు చేసి భక్తులకు స్వాములకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లు నరేందర్, సీతారాములు,దళిత బహుజన నాయకులు అనంతయ్య,బందయ్య శ్రీనివాస్,గోపాల్ గ్రామ పెద్దలు సత్తయ్య,కురువ రాములు, సాయిలు,నర్సింలు అనంతయ్య,యువజన సంఘం సభ్యులు నాగరాజు, అయ్యప్ప,ఆంజనేయులు, అనిల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం...

◆ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప



**యాలాల ,మేజర్ న్యూస్ (మే 01 ):**
మండల కేంద్రంలో కార్మిక సంఘల ఆధ్వర్యంలో ఎర్ర జెండా ను ఎగురావేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప మాట్లాడుతూ...మేడే – ఇది కేవలం ఒక తేదీ కాదు,కార్మికుల రక్తంతో రాసిన చరిత్ర. శ్రమ గౌరవం కోసం నిలిచిన స్ఫూర్తి జెండా. 19వ శతాబ్దంలో చికాగో వీధుల్లో ప్రారంభమై,అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకునే మేడే కార్మికుల త్యాగాలను,ఐక్యతను, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటాన్ని స్మరించే సందర్భం అన్నారు. ఈ కార్యక్రమం లో కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, రమేష్, షబ్బీర్,ఆనందం, మాణిమల, కవిత,పద్మ,భాగ్య లక్ష్మి,సరస్వతి, అంతమ్మ, వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు సకాలంలో చెల్లించాలి...

### ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంబు వెంకటయ్య



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 01):ఎ**
ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సకాలంలో వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంబు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేతనాలు సరైన సమయంలో రాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ లు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు చంద్రమౌళి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

◆ పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

**ఘట్కెసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 01) :**
దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజీగూడ ఎస్టి కమ్యూనిటీ హాల్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ...కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివని, కార్మికులను తక్కువ చేసి చూడకూడదని గౌరవించాలని సూచించారు. కార్మికులు లేకుంటే కాలనీలు మురికిమయంగా మారుతాయని అన్నారు. కార్మికులే దేశానికి



కార్మికులకు అన్నం వడ్డిస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

వెన్నుముక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, ఆకిటి బాల్ రెడ్డి, జితేందర్ నాయక్, కె.ఎం రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, పాశం లక్ష్మణ్ యాదవ్, ఉసుకే రాఘవేందర్ రెడ్డి, సంతోష్ నాయక్, సూసర్వైజర్లు గాంధారి అశోక్, మోహన్ చంద్ర, మౌళి, పడమటి వినోద్ రెడ్డి, సాయి, సదానంద్, నర్సింగ్, సుభాష్, అక్షయ్, ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# మన్నెగూడ లో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి....

◆ ప్రజా సౌకర్యం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి

**పూడుర్, మేజర్ న్యూస్ (మే 01)**
: పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ సెంటర్ లో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు మీ సేవ అందుబాటులో లేక ఆన్లైన్ సేవలు చేసుకోవడానికి దూరప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి,టీజీ ఆన్లైన్ సేవలు అప్లై చేసుకోవాలంటే ఈ ప్రాంతంలో మీ సేవ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా పాలన కార్యక్రమాలకు సంబంధించిన అప్లికేషన్ లు చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సంబంధిత ధ్రువపత్రాలు ఆధార,కుల, ఆదాయ లాంటి ధ్రువపత్రాలు సరైన సమయంలో అందక విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రభుత్వం,అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు మీ సేవ అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మీసేవ కేంద్రాన్ని కి మన్నెగూడలో అవకాశం కల్పించాలని అంటున్నారు. ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉన్న ఈ ప్రాంతం లో మీ సేవ లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. విద్యార్థులకు,రైతులకు న్యాయం జరగాలంటే అన్ని సౌకర్యాలు కలిగిన మన్నెగూడ సెంటర్లో మీ సేవను ఏర్పాటు చేయాలని అన్నారు.

## నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా

# అన్ని ఏర్పాట్లు చేయాలి...

◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 01):** నీట్ పరీక్షలు ఎలాంటి సంఘటనలకు తావునీయకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో నీట్-2025 పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు వికారాబాద్ మునిసిపల్ పరిధిలో 05 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 1193 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు తో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు తెలిపారు. తీసుకోవాలని సూచించారు. నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి కే. సాయి లత సిటి కోఆర్డినేటర్, కే. కుమ్మర స్వామిని డిప్యూటీ సిటి కోఆర్డినేటర్ గా నియామకం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఏదేని సమాచార నిమిత్తం కంట్రోల్ రూం నెంబర్.08416-235291 ఫోన్ ద్వారా శని, ఆది వారం రోజుల్లో ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల లోపు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ ట్రేని కలెక్టర్ హర్ష చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఆర్డిఓ వాసు చంద్ర, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిఐ భీమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

◆ రాచకొండ సీపీ సుధీర్ బాబు

◆ రాచకొండ సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంబీ 300 మందికి పైగా వైద్య సేవలు

◆ హెల్త్ ఈజ్ వెల్త్ అన్నట్లే ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాచకొండ పోలీసుల ప్రయత్నం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,1):** మేడ్చల్ జిల్లా, మల్కాజిగిరి జోన్‌లోని నేరేడ్‌మెట్ సీపీ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్కేఎస్సీ) సహకారంతో మెగా హెల్త్ క్యాంప్‌ను గురువారం విజయవంతంగా నిర్వహించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ మరియు ఆర్కేఎస్సీ చైర్మన్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 300 మందికి పైగా నిఖార్సైన వైద్య సేవలు అందించబడ్డాయి.

ఈ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి. ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చు," అని సూచించారు.

ఈ శిబిరంలో మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులతో పాటు ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు అందించబడినాయి. సోలిస్ ఐకేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత డిజిటల్ కంటి పరీక్షలు, సౌజన్య దంత సంరక్షణ ఆసుపత్రుల ద్వారా దంత ఆరోగ్యానికి సంబంధించిన సేవలు కూడా అందించబడ్డాయి. క్యాన్సర్ జాగ్రత్తలపై డాక్టర్ కె. కల్పన రఘునాథ్ అవగాహన సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ (క్రైమ్స్) అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ (అడ్మిన్) ఇందిరా, డీసీపీ (సైబర్ క్రైమ్) నాగలక్ష్మి, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాధిక నాథ్, ఆర్కేఎస్సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో ప్రతిభ వికసించాలి

◆ 31 ప్రభుత్వ పాఠశాలల్లో మే 1 నుంచి 15 వరకూ ప్రత్యేక శిక్షణా శిబిరాలు

◆ యోగా, సంగీతం, కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులకు నైపుణ్యాల పరిమళం

◆ "ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోండి" డీఈవో విజయ కుమారి పిలుపు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,1):** వేసవి సెలవులు పిల్లల్లో ప్రతిభను పెంపొందించే అవకాశంగా మలచుకునేందుకు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో వేసవి శిబిరాలు ప్రారంభమయ్యాయి. మే 1 నుంచి 15 వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ 31 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ శిబిరాలు జరగనున్నాయి. ఈ శిబిరాల్లో విద్యార్థులకు యోగా, ఆంగ్ల కమ్యూనికేషన్ స్కిల్స్, తబలా, సంగీతం, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నారు. ఒక్కో శిబిరంలో గరిష్ఠంగా 100 మంది విద్యార్థులకే ప్రవేశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిణి ఐ. విజయ కుమారి మాట్లాడుతూ, "విద్యార్థుల బహుముఖ అభివృద్ధికి ఇది మంచి అవకాశం. తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

**శిబిరాలు నిర్వహించే పాఠశాలల జాబితా:**

కౌకూర్, అల్వాల్ (గర్ల్స్), ప్రగతినగర్, నిజాంపేట, బబ్బుగూడా, బాలానగర్, కొంపల్లి, దుండిగల్, కొర్రెముల్, ఘట్కేసర్ (బాయ్స్), బాలాజీ నగర్, కుషాయిగూడ, బాలాజీ నగర్ (పీ.ఎం.శ్రీ), నాగవరం (పీ.ఎం.శ్రీ), ఎల్లమ్మబండ, ముసాపేట (గర్ల్స్), మౌలాలి, మల్కాజిగిరి గర్ల్స్ హై స్కూల్, పూడూర్, మేడ్చల్ గర్ల్స్, ఫిర్జాదీగూడా, మేడిపల్లి (పీ.ఎం.శ్రీ), బోడుప్పల్ (పీ.ఎం.శ్రీ), కొల్తూర్, లక్ష్మాపూర్, నెహ్రూనగర్, జీడిమెట్ల, శామీర్‌పేట, తుంకుంట, మల్లాపూర్, ఉప్పల్.

## క్రీడల శాఖ క్రీడల శిక్షణ శిబిరాలు ప్రారంభం

◆ జిల్లాలో 23 కేంద్రాల్లో శిక్షణ ప్రారంభం

◆ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

◆ జిల్లా యువజన సంక్షేమ, క్రీడల శాఖ అధికారి గోపాల్ రావు




క్రీడలు ప్రారంభించిన శిక్షకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( మే,1):** తెలంగాణ రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వేసవి ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవి జూన్ 6 వరకు జరుగనున్నాయి. ఈ శిబిరాలు మొత్తం 23 కేంద్రాల్లో ఏర్పాటు చేయగా, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా శిబిరాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

**8 రూరల్, 15 అర్బన్ కేంద్రాలు:**

ఈ శిక్షణ కేంద్రాలను రూరల్ లో 8 అర్బన్ లో 15 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో వాలీబాల్, నెట్బాల్, ఖోఖో, హ్యాండ్ బాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్, కబడ్డీ తదితర క్రీడలపై విద్యార్థులకు ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే, పాఠశాల మైదానాలు, ప్రైవేట్ ప్లేగ్రౌండ్లు, స్పోర్ట్స్ అకాడమీలను శిబిరాలుగా ఎంపిక చేశారు. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి కలిగించడంతో పాటు, ప్రతిభావంతులను గుర్తించి వారిని రాష్ట్ర స్థాయిలో పోటీలకు సిద్ధం చేయాలనే దిశగా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

**విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు ఎంతో అవసరం**



ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జి. వి. గోపాల్ రావు మాట్లాడుతూ క్రీడలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ శిబిరాలను విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా రూపొందించామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్‌లో వారు రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా ఎదిగే అవకాశాలు విశాలంగా ఉన్నాయనీ కూడా జీ వి గోపాల్ రావు వివరించారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 1):** కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టడం అభినందనీయమని కురుమ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి కుర్వ నాగప్ప గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగనణ నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పోరాట ఫలితగానే కేంద్ర ప్రభుత్వం కుల గణనపై నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

# కులగణనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం మా ప్రభుత్వ విజయం

**- దేశానికే దశ దిశ చూపించిన డైనమిక్ లీడర్ ఎనిముల రేవంత్ రెడ్డి - చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే: 2): ఈ రోజు కేంద్ర కేబినేట్ ఆమోదం పొందడం హర్శించ దగ్గ విషయ మే అని ఆయన అన్నారు. కాని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మ కంగతీసుకొన్న కులగణ ను చేపట్టి నారాని ఆయన అన్నారు. అప్పట్లో బిజెపి నాయకులు కుల గణన పై అవహేళన చేసిన నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యయ ప్రయాసలకు ఓర్చి కుల గణన ను విజయవంతం చేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు ఎట్టకేలకు దేశ ప్రధానికి దశ దిశ చూపిన ఘనత రేవంత్ రెడ్డి కి ధకిందని రాజు తెలిపారు. గత పది సంవత్సరాలుగా పాలనా చేసిన మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రభుత్వం లో బి సి లకు 32. శాతం ను 23. శాతం గా మార్చిన కే సి ఆర్, ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లు చేపట్టిన కుల గణన ను విజయవంతం చేసి, బి సి లకు 42. శాతం రిజర్వేషన్లు అమలు చేశారని ఆయన తెలిపారు. ఏదిఏమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాపూర్ లో పార్టీ అధ్యక్షుడు బి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమిటి అమరేందర్ రెడ్డి, మాజీ మేయర్ పారిజాత, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలునాయక్, ఎర్ర జైహింద్, బండారి మనోహర్, పెదబావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగయ్య, శ్రీధర్, భాను ప్రసాద్, వంగేటి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, గౌరిగే శ్రీశైలం, సుధాకర్, నేరేడు శ్రీరాములు, పగడాల ఉమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్మికుల శ్రమను గుర్తించాలి

**★మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన వై అమరేందర్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):కార్మికులు కష్టపడి శ్రమిస్తేనే ప్రపంచం ముందుకు నడుస్తుందని, కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరు గుర్తించాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. మే డే సందర్భంగా బాలాపూర్ ఏ ఆర్ సి ఐ దగ్గర, కార్మికులు నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండాను ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. 136 సంవత్సరాల క్రితం కార్మికులు తమ పనిగంటలను తగ్గించాలని పోరాటం చేసి విజయం సాధించిన అమర వీరులను గుర్తు చేసుకుంటూ మేడే జరుపుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్, కే సంజీవ, ఐ శంకరయ్య, జి అశోక్, టి సుధాకర్, కే యాదగిరి, ఏ మల్లేష్, ఈ అంజయ్య, జె సంజీవ కుమార్, శంకర్, బి లక్ష్మయ్య, జే అరుణ,లలిత, జి యశోద, ఉమా, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందచేసిన కోటపల్లి ఏయంసీ వైస్ చైర్మన్ మైపాల్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 01)ః ఆనారోగ్యంతో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పోందుతున్న పెద్దేముల్ మండల మదనంతపూర్ గ్రామానికి చెందిన తారీ బాయి తండ్రి రవి నాయక్‌కు గురువారం కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి రూ.75వేల ఎల్ఓసీ ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అందచేశారు. వారితో పాటు ఎండీ మైపూస్ , రాజు నాయక్, రాందాస్ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్బంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న ప్రతి వ్యక్తికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తప్పకుండా వారికి ఎల్ఓసీలను అందచేయడం జరుగుతుందన్నారు.

## శుభకార్యక్రమంలో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 01)ః పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామానికి చెందిన డీసీసీబీ మాజీ డైరక్టర్ నారాయణగౌడ్ కుమారిడి వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గోన్నారు.ఆయనతో పాటు కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వౌస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా యువ నాయకులు రుద్రారం మైపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం , పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడులు కోమ్ము గోపాల్‌రెడ్డి, దాసరి నర్సిములు, మంబాపూర్ మాజీ ఎంపిటీసీ సభ్యుడు క్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మైపూస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## పదవ తరగతి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన పంచశీల శ్రీనివాస్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మూసా పేట లోని పంచశీల స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. పాఠశాల విద్యార్థులను కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల మొదటి ర్యాంక్ ఆర్. ప్రవీణ్ 560 మార్కులు, జి. కవిత 553 మార్కులు, టి. సింధు 549 మార్కులు, టి. విష్ణు ప్రియ 547 మార్కులు, పి. జ్ఞానశ్రీ సాయి అన్ను ల 545 మార్కులు సాధించారని తెలిపారు. 500 పైన వచ్చిన విద్యార్థులు 16 మంది ఉన్నారని, అందరూ పేద విద్యార్థులే అని పేర్కొన్నారు. హమాలీ, మేస్త్రీ, కార్మికులు, ఇలా పని చేసి జీవించే వారి పిల్లలే అత్యుత్తమ మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మే డే సందర్భంగా బలకపురి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడే ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మున్సిపల్ కార్మికులని సన్మానించి వారికి చీరలు పెట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బింగి నవీన్ రాష్ట్ర నాయకులు రహీం బాయ్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ డివిజన్ ఉపాధ్యక్షుడు చాంద్ పాషా శంకర్ గౌడ్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మక్బూల్ గారు యువత అధ్యక్షుడు కే ఎం సాయి గారు ప్రధాన కార్యదర్శి కొండమడుగు కళ్యాణ్ ప్రవీణ్ రాజు గట్ల శ్రీనివాసు యాదవ్ మహేష్ ఎస్సీ సెల్ కార్యదర్శి కృష్ణ బాక్సర్ కృష్ణ రాష్ట్ర నాయకులు శివ ముదిరాజ్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర ముదిరాజ్ ముచ్చుకుర్తి ప్రభాకర్ గారు ఇంద్రనగర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### కుషాయిగూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గురువారం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా కుషాయిగూడలోని పలు వీధులల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్, కరెంట్ పోల్స్, లైట్లు, బోర్ల మరమ్మతు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కొడకండ్ల యాదయ్య, చిత్తుల కిషోర్ గౌడ్, చల్లా వెంకటేష్, చిందం బాలన ర్సింహా వంశరాజ్, రాంగిరి వార్ నర్సింగ్ రావు, సారా శ్రీధర్ ముదిరాజ్, బన్నాపురం భాస్కర్, ఎల్ సిటీ రాజు ముదిరాజ్, క్రాంతి, మణి కిరణ్, లవణం శ్రీనివాస్, దినేష్, అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీజీఎం రవీందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు

**పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండి అశోక్ రెడ్డి**

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలి ట్రాన్స్మిషన్ చీఫ్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ... జలమండలి క్రికెట్ జట్టు కెప్టెన్ గా ఉన్న రవీందర్ రెడ్డి పదవీ విరమణ

# గీతం పరిశోధక విద్యార్థి సంతోష్ కుమార్‌కు డాక్టరేట్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థి బి.సంతోష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వైర్ లెస్ సెన్సార్ నెట్వవర్క్ లలో నెట్ వర్క్ జీవితకాల మెరుగుదల కోసం సింక్ రీపొజిషనింగ్ టెక్నిక్ ని ఉపయోగించి తప్పు నోడ్ ల గుర్తింపు'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సంతోష్ పరిశోధన డబ్ల్యూ ఎస్ ఎన్ లలో శక్తి సామర్థ్యం, తప్పు గుర్తింపు. నెట్ వర్క్ దీర్ఘాయువు వంటి కీలక సవాళ్లను పరిష్కరించేందుకు దోహదపడుతోందని తెలిపారు. ఈ అధ్యయనం అధునాతన ఆప్టిమైజేషన్ పద్ధతులను ప్రతిపాదిస్తుందన్నారు. క్లస్టర్ బేస్డ్ ఆప్టిమల్ సింక్ రీపొజిషనింగ్ () పద్ధతి, ఇంప్రూవ్డ్ గ్లోవార్మ్ స్వార్మ్ ఆప్టిమైజేషన్, పొజిషన్ సెర్చ్, ఎంపరర్ పెంగ్విన్ ఆప్టిమైజేషన్ ద్వారా మెరుగైన ఫ్లవర్ పరాగసంప్కరం చెందుతా యన్నారు. ఇవి లోపభూయిష్ట నోడ్ లను తెలివిగా గుర్తించడం, పునరుద్ధరించడం చేస్తాయని తెలిపారు.

# శంషాబాద్‌లో ఘనంగా మేడే వేడుకలు

- శంషాబాద్ లేబర్ అడ్డ వద్ద ఎఐటియుసి జెండా ఆవిష్కరణ
- కార్మికుల హక్కుల కోసం ఉద్యమం అవసరం అని నాయకుల పిలుపు
- కార్మికుల ఐక్యతే వారి శక్తి -పానుగంటి పర్వతాలు
- కనీస వేతనాల కోసం ప్రభుత్వాన్ని కట్టడి చేయాలి - రాచమల్ల యాదగిరి
- భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - నర్రగిరి
- కార్మిక సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి - అన్నెపు ప్రభు
- మే డే వేడుకల్లో పెద్ద ఎత్తున కార్మికుల హాజరు
- సంఘటిత పోరాటం ద్వారానే కార్మికుల ఆకాంక్షలు నెరవేర్చగలము - నాయకుల సమ్మె శంఖం



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 01) : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శంషాబాద్ లేబర్ అడ్డ వద్ద మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమితి సభ్యుడు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పానుగంటి పర్వతాలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల పార్టీ కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు, మండల అధ్యక్షుడు రాజు, మండల కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.
లికార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు మార్గం %–% పానుగంటి పర్వతాలు
ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ... కార్మికులు సొంత హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలి. కార్మికుల ఐక్యతే వారి శక్తి. ప్రభుత్వం ప్రైవేటీకరణను పెంచుతూ కార్మికుల హక్కులను క్రమంగా హరిస్తోంది. దీనిపై శక్తివంతమైన ఉద్యమం అవసరం" అన్నారు. కార్మికుల స్థితిగతులు మార్చడానికి సంఘటిత పోరాటమే దారి చూపుతుంది %–% రాచమల్ల యాదగిరి.రాచమల్ల యాదగిరి మాట్లాడుతూ... ఇప్పటికీ అనేక కార్మికులు కనీస వేతనాలు లేకుండా శ్రమిస్తున్నారు. మే డే అనేది గుర్తుచేసే రోజు మాత్రమే కాకుండా, కార్యాచరణకు ప్రేరణ కలిగించే రోజు కావాలి" అని పేర్కొన్నారు.లిభవన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి %–
%నర్రగిరి మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసౌకర్యాల్లో జీవిస్తున్నారు. వారు ప్రభుత్వ పథకాలకు నేరుగా లబ్ధిదారులు కావాలి. కార్మిక సంక్షేమ బోర్డు నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి" అని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ బాధ్యతగా నిలుస్తోంది
అన్నెపు ప్రభు మాట్లాడుతూ... ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై కఠినంగా పోరాడుతోంది. ప్రతి రంగంలో కార్మికుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రతి కార్మికుడు సంఘంలో చేరి ఈ పోరాటానికి బలాన్నివ్వాలి" అన్నారు. కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉండాలిలి %–% నాయకులు,కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు మాట్లాడుతూ, శ్రమదానానికి గౌరవం కల్పించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. మే డే రోజును ఒక వేడుకలా కాకుండా, శ్రమ జీవుల హక్కుల సాధనకు ఓ క్షణంగా భావించాలని పేర్కొన్నారు.
పెద్ద సంఖ్యలో కార్మికుల హాజరు,ఈ కార్యక్రమానికి శంషాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై, జెండా ఆవిష్కరణ అనంతరం నేతల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా "కార్మికులే దేశానికి మద్దతు దారులు", "ఐక్యతే విజయానికి మార్గం" వంటి నినాదాలతో వాతావరణం మార్మోగి పోయింది.

# కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్

శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 01) : శంషాబాద్ మండల కేంద్రంలో గ్రామాల్లో మే డే సందర్భంగా శంషాబాద్ పాత పోలీస్ స్టేషన్ దగ్గర ఎంఈఓ ఆఫీస్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా దగ్గర పాలమాకుల గొల్లపల్లి తొండుపల్లి పెద్ద షాపూర్ నర్ కూడ ప్రాంతాలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ జిల్లా నాయకుడు విక్రమ్ కుమార్ లు మాట్లాడుతూ... అందరికీ ముందుగా మేడే శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా మేడే పండుగలు జరుగుతున్నాయి ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో ప్రతి ఢిల్లీలో మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఆవిష్కరించడం మేడే యొక్క విశిష్టతను చెప్పడం జరుగుతుంది ముఖ్యంగా మే డే అనేది ఎర్రజెండా కార్మికుల పోరాటంతో త్యాగాలతో కొంతమంది కార్మికులు అమలులైతే ఆ రక్తంలో నుంచి వచ్చినదే ఎర్ర జెండా ఇది కార్మికుల విజయంగా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు అందుకే చరిత్రలో గొప్ప కార్మిక దినోత్సవంగా చెప్పుకోవచ్చు అని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను ఈరోజు వరకు కార్మికులకు అనుకూలంగా ఉన్నాయి కానీ ఇప్పుడు మాత్రం వాటిని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల యొక్క చట్టాలను రద్దు చేస్తూ నాలుగు రకాల లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆయన అన్నారు ఈ నాలుగు కోడ్ ఉద్దేశం కనీస వేతనం అడగకూడదు ఈ ఎస్ ఐ పీఎఫ్ అడగకూడదు యూనియన్ పెట్టుకునే హక్కు పోబడుతుంది వివాదాల



చట్టం వర్తించదు కార్మికుడు నచ్చకపోతే ఎప్పుడైనా తీసివేయవచ్చు ఇటువంటి దుర్మార్గమైన కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చాడు అని అన్నారు అందుకని కార్మికులందరూ ఏకం కావాలని ఈనెల మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో అందరూ భాగస్తులై ఈ తెచ్చిన నాలుగు కోడ్ లను రద్దు చేయాలని సమ్మె జరగబోతుంది అందుకు అందరు కార్మికులు సిద్ధం కావాలని అన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి విక్రమ్ కుమార్ మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా సలహాదారు డి నాగేష్ మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా నాయకుడు జయేందర్ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గణేష్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల నాయకులు రాజేష్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఏపూరి పవన్ కుమార్ ఎం దర్శన్ విజయ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి మల్లేష్ మున్సిపాలిటీ కార్మిక నాయకురాలు మండల యాదమ్మ అంగన్వాడి టీచర్ సంఘం నాయకురాలు మల్లేశ్వరి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు భూ ర్ కుంట శీను మున్సిపాలిటీ సంఘం సూపర్వైజర్ గోపాల్ దశరథ శీను సంపత్ రావేలా సుజాత పాలమాకుల గ్రామ పంచాయతీ కార్మికుల నాయకురాలు రామచందర్ అండాలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద రీతిలో మహిళకు గాయాలు - మృతి



కొత్తూర్, మేజర్ న్యూస్ ( మే 01): కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో మతిస్థిమితం సరిగా లేని మహిళ అనుమానాస్పద రీతిలో గాయపడి విగత జీవిగా కనిపించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం గ్రామంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ వెనకాల ఒక మహిళ విగతాజీవిగా పడి ఉందని డయల్ 100కు సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నుదుటిపై తీవ్ర గాయమై కొన ఊపిరితో ఉన్న ఆరుణమ్మ (39) ను హుటాహుటిన షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందడంతో ఆమెను హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కోమాలోకి వెళ్లిన ఆమె చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి ... అరుణమ్మకు మతిస్థిమితం సరిగా లేదు. వివాహం కూడా కాలేదు. దీంతో తన తమ్ముని వద్ద ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చిన పెన్షన్ డబ్బులతో జీవనం సాగించేది. రోజులాగే గ్రామంలో తిరిగే ఆమె గురువారం ఉదయం తీవ్ర గాయాలతో కనిపించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాధిత మహిళ పై ఎవరైనా వ్యక్తులు దాడి చేశారా..? లేక తనంతట తానే కిందపడి గాయపడిందా..? అనే కోణంలో విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఆమెపై దాడి చేస్తే నిందితులను త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే గ్రామంలో సమయపాలన లేకుండా బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమయపాలన లేకుండా మద్యం అమ్మే దుకాణాలపై అధికారులు దృష్టి సారించి బెల్ట్ షాప్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్, ఆస్తిపన్నుల చెల్లింపు గడువు పొడిగింపు

★మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్




బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల సౌకర్యార్థం ఎల్ఆర్ఎస్ మరియు ఆస్తి పన్నుల చెల్లింపు గడువు పొడిగించినట్లు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. గతంలో ఎల్ఆర్ఎస్ పై 25 శాతం ఆస్తి పన్ను చెల్లింపు పై ఐదు శాతం రిబేట్ ఇచ్చిన విషయం ప్రజలకు తెలుసునని ఈ నేపథ్యంలో సౌకర్యార్థం ఎల్ఆర్ఎస్ గడువు ఈనెల మూడో తేదీ వరకు ఆస్తి పన్ను చెల్లింపు గడువు ఈనెల ఏడో తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ జ్ఞానేశ్వర్ కోరారు.

## ఏఆర్సిఐ కార్మికుల మే డే జెండాను ఆవిష్కరించిన అమరేందర్ రెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): మే డే సందర్భంగా బాలాపూర్ ఏ ఆర్ సీ ఐ కార్మికులు నిర్వహించిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎల్మెటి అమరేందర్ రెడ్డి పాల్గొని జండా ఆవిష్కరణ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అల్మాస్ గూడ పారిశుద్ధ్య కార్మికులతో వార్డ్ కార్యాలయంలో 134వ మే డే జెండా ఆవిష్కరించి కార్మిక సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన నవారు మల్లారెడ్డి. ఈ కార్యక్రమం లో వంగేటి మధుసూధన్ రెడ్డి, అచ్చన్న శ్రీనివాస్, కె. సంజీవ్,ఐ. శంకరయ్య, జి అశోక్, టి సుధాకర్, కె. యాధగిరి, ఎ. మల్లేష్, ఇ అంజయ్య,జె సంజీవ్ కుమార్,ఏయ్.శంకర్,బి. లక్ష్మయ్య, జె. అరుణ, జె లలిత, జి. యశోధ, జె. ఉమ, ఎన్. శోభ, కె. ఉమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్
- ఆరుట్లలో శ్రీ భవాని మొబైల్ షాప్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



మంచాల, మేజర్ న్యూస్ (మే 01) : ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ భవాని మొబైల్ షాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల రమేష్ మాట్లాడుతూ... గత కొంత కాలంగా ప్రతి ఏడాది వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న నూకం శిరీష, లింగం కుటుంబసభ్యులను ఆయన అభినందించారు. యువత స్వయం ఉపాధి కొనసాగిస్తూనే సొంత ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. చలివేంద్రం ప్రారంభించిన అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. వేసవి కాలం అయిపోయే వరకు ఈ చలివేంద్రం ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పున్నం రాయు, చిందం రఘుపతి, మంకు వినోద్, లాలగారి జంగయ్య, కావలి బుగ్గరాములు, మాదగోని జంగయ్య గౌడ్, ముద్దం శ్రీను, అర్ల రవి, నీళ్ల శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 01): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు...ఆపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. కందుకూరు గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 15 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రకృతి కూటీర్ ఫాంహౌజ్‌లో పూర్వ విద్యార్థులు కుటుంబాలతో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు.ఏదో తెలియని ఆనందం, వింత అనుభూతుల మధ్య వార ంతా కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కీర్తి శేషులైన గురువులు, తమ తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు చంద్రమోహన్‌రెడ్డి, ఆనంద్ కుమార్, అయూబ్, కర్ణాకర్, లక్ష్మారెడ్డి, నర్సింహ, కనకమహాలక్ష్మి, బురాన్, పూర్వ విద్యార్థులు, శేఖర్, ఉదయ్, ప్రభాకర్, రామకృష్ణ, మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్, విజయ్, సురేందర్‌రెడ్డి, నాగేశ్వర్, ప్రసాద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# 134వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే

**★ప్రపంచ కార్మికులారా ఏకంకండి... రాష్ట్ర యు టి ఎఫ్, సీఐటీయూ నాయకులు**

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): బాలాపూర్ మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 134వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే జెండాను ఎగరవేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బడంగ్ పేట్,మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వివిధ వార్డులలో మేడే జెండాను ఆవిష్కరించిన ముఖ్య అతిథులు ఈ కార్యక్రమంలో వక్తలు పాల్గొని కార్మిక, కర్షక ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిఐటియు కమిటీ ప్రత్యేక మే డే శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ... ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు సామిడీ గోపాల్ రెడ్డి బాలాపూర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు కవిత, రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు జంగయ్య, సిఐటియు బాలాపూర్ మండల అధ్యక్షుడు దాసరి బాబు, సిఐటియు మండల కన్వీనర్ శేఖర్ యాదవ్, గౌరవ అధ్యక్షులు యాదగిరి చారి, సిఐటియు నాయకులు ధనుంజయ్, బీసీ డబ్ల్యూ అధ్యక్షులు వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సామిడి చరణ్ రెడ్డి, గట్టు వీరన్న, పన్నాల సురేష్, భవన కార్మికులు సంఘం నాయకులు నక్క బాలకృష్ణ, ధరావత్ స్వామి నాయక్, స్వామి,బాలాపూర్ చౌరస్తా అడ్డ అధ్యక్షులు గట్టు వీరయ్య, జి. ఎం ఎం సి అధ్యక్షులు సిహెచ్ యాదగిరి, జి ఎం ఎం సి సూపర్వైజర్ బాలకృష్ణ, రంజిత్, జీవన్, మహేందర్, బడంగ్ పేట్ సూపర్వైజర్ ప్రవీణ్, బీసీ డబ్ల్యూ నాయకులు దాసరి నరసింహ, మల్లికార్జున్, సురేష్, జగన్, స్వామి, సత్యం, సత్యనారాయణ, ఆశా వర్కర్ల అధ్యక్షురాలు నీలమ్మ, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కోశాధికారి బి. సుజాత, డిఫెన్స్ శ్రీనివాస్ నరసప్ప, శివలింగం, పారిశుధ్య కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రికి ఎమ్మెల్యే కసిరెడ్డి నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 01): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రి సూధిని నర్సింహ్మారెడ్డి బుధవారం ఉదయం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం ఉదయం మాడ్గులకు చేరుకొని నర్సింహ్మారెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నేత కొండల్‌రెడ్డి కుటుంబీకులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొదండ వెంకట్‌రెడ్డి, నాయకులు కంచర్ల వెంకటగిరి, మైసయ్య తదితరులు ఉన్నారు.

# పది ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులు

**అభినందించిన ఘనాటె రాజు**



జల్ పల్లి మేజర్, న్యూస్ (మే 01):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ విద్యా భారతి హై స్కూల్ విద్యార్థులు సుశీల్, వర్మ 560, ఆకాష్, మౌర్య 552 మార్కులతో ఎస్ఎస్ సి ఫలితాలలో విజయం సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా సామాజిక సంఘకర్త ఘనాటె రాజు స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భీమయ్య, కర్రేస్పాండెంట్ రాజు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని.. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎంఏ.ఖదీర్..ఖలీమ్ భాయ్.. ఆసిఫ్, బాబా ఖలీం, షాజీర్ , యాసిన్ అహ్మద్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుగారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు విసిగెత్తిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# టిప్పర్ బైక్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 01): కొత్తూర్ మండల కేంద్రం సమీపంలోని వినాయక స్టీల్స్ నుండి హెచ్‌బిఎల్ కంపెనీకి వెళ్ళు దారిలో ఏప్రిల్ 30 రాత్రి బైక్‌ను టిప్పర్ వాహనం ఢీకొట్టిన ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు మృతిచెందినట్లు కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఈమేరకు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఏపి09సి 9889 నంబర్ గల బైక్‌పై అశోక్‌కుమార్ సిన్హా, షాహనవాజ్‌లు వెళ్తుండగా స్థానిక వినాయక స్టీల్స్ నుండి హెచ్‌బిఎల్ కంపెనీకి వెళ్ళు దారిలో టిఎస్07 యుపి 2789 నంబర్ గల టిప్పర్ డ్రైవర్ తన వాహనంతో వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న అశోక్‌కుమార్ సిన్హా, షాహనవాజ్‌లు అక్కడికక్కడే మృతిచెందినట్లు సి.ఐ వివరించారు. ఈమేరకు కేఉ నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# చౌటకుంటతాండలో కాంగ్రెస్ నాయకుడి మృతి

**★నివాళులర్పించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బాలునాయక్**




మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 01): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన కాంగ్రెస్ నాయకుడు నేనావత్ రత్యానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న లంబాడహక్కుల పోరాటసమితి జితాయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలునాయక్ గురువారం స్థానిక గిరిజన సంఘాల నాయకులతో కలిసి రత్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. రత్యానాయక్‌కు నివాళులర్పించినవారిలో కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, గిరిజన సంఘాల నాయకులు బద్రునాయక్, మోత్యానాయక్, రాజునాయక్, మృతుడి కుమారుడి సురేష్‌నాయక్, తాండవాసులు ఉన్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, పహాడీ షరీఫ్ గ్రామం, చార్మినార్ మసీదు సమీపంలో నివాసముంటున్న మహమ్మద్ ఖాజా పాషాకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతని చిన్న కుమార్తె షహన బేగం (17) ఆర్థిక సమస్యల కారణంగా ఎనిమిదో తరగతి వరకు చదువుకొని ఇంట్లోనే ఉంటుంది. ఈనెల 29న మధ్యాహ్నం 12:30 గంటలకు అతని చిన్న కూతురు తన సోదరి ఇంటికి వెళుతున్నాను అని చెప్పి ఇంటి నుండి వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో ఖాజా పాషా తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృతి



మంచాల, మేజర్ న్యూస్ (మే 01) : విద్యుత్ షాక్ తగిలి రెండు మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని తిప్పాయిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గ్యార రాములు తన మేకలను మేత మేపుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో మార్గమధ్యలోకి రాగానే భారీ ఈదురుగాలులకు విద్యుత్ తీగ తెగి కింద పడడంతో ముందుగా వెళుతున్న రెండు మేకలు ఆ తీగను తొక్కడంతో షాక్‌కు గురై మేకలు అక్కడిక్కడే మృతి చెందాయి. దీంతో సుమారు రూ.30వేలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు.